మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యేలు

పాలమూరు, జనవరి 31 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డిలతో కలిసి ఆలయ ధర్మకర్త మధుసూదన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించి బ్రహ్మోత్సవాలకు వచ్చే తేదీని త్వరలో ఖరారు చేస్తానని తెలిపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాల య సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ఆలయ ప ర్యవేక్షకులు నిత్యానందచారి, డీసీసీ ప్రధా న కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను దత్తత తీసుకున్న దేశ్‌పాండే ఫౌండేషన్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 31 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల, ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాలలను సామాజిక సేవలో పేరుపొందిన ప్రఖ్యాత స్వచ్ఛంద సంస్థ దేశ్‌పాండే ఫౌండేషన్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించింది. దేశ్‌పాండే వ్యవస్థాపకులు గురు రాజ్ దేశ్‌పాండే, జయశ్రీదేశ్‌పాండే, స్టార్ టాప్స్ రాజురెడ్డి, ప్రతినిధి అ నిల్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకం గా కలిసి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల వి స్తృతిపై చర్చించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రె డ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కొకుంట్ల మండలాన్ని అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే జీఎంఆర్, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

దేవరకద్ర రూరల్(కొకుంట్ల), జనవరి 31 : కొకుంట్ల మండలాన్ని అన్ని ప్రభుత్వ సేవలతో అభివృద్ధి కృషి చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం కొకుంట్ల మండల కేంద్రంలో అధికారులతో కలిసి వారు మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కొత్త ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, డిప్యూటీ తాసీల్దార్ సుజాత, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

మూసాపేట, జనవరి 31 : ప్రభుత్వం నుంచి మండలానికి చెందిన ఇద్దరి బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శుక్రవారం మండలంలోని చక్రాపూర్ గ్రామంలో అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు శెట్టిశేఖర్, లక్ష్మీకాంత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో సీసీ కెమెరాలు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 31 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూ చించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖల అ ధికారులు, గురుకుల పాఠశాలల ఆర్‌సీవో లు, డీసీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్, గురుకులాల్లో అత్యవసర పనులు, మరమ్మతులకు ప్రతిపాదనలు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. 15రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో డీఈ వో ప్రవీణ్‌కుమార్, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, డీటీడీవో ఛత్రునాయక్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సుదర్శ న్, ఏఎంవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, జనవరి 31 : దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొందేందుకు గానూ దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకానికి అర్హులైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి జయ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2024-25 సంవత్సరానికి రూ.50వేల సబ్సిడీతో జిల్లాకు 16 యూనిట్లకు గానూ రూ.8లక్షలు సబ్సిడీ మంజూరైనట్లు తెలిపారు. 40శాతం వికలత్వం ఉండి, 21 నుంచి 55 ఏళ్లలోపు ఉన్నవారు అర్హులని, గ్రామీణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ.1.5లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. ఆసక్తి గల దివ్యాంగులు ఫిబ్రవరి 12వ తేదీలోపు https://tgobmms.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాల కు మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధు ల శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

బహిరంగ ప్రకటన

తేదీ: 31-01-2025.

ఇందుమూలుగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీమతి బర్మాజీ నాగమణి భర్త బర్మాజీ వీరణ్ణ, R/o H. No. 8-6-210/1/9, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, గారు తీగల్ వల్లి గ్రామము, నవాబ్ పేట మండలం, మహబూబ్ నగర్ జిల్లా, లో గల భూమి సర్వే నెంబర్:-171ఆ1/4 విస్తీరణం ఎ.00-04 గుంట (Out of ఎ.00-20గుంట) మరియు సర్వే నెంబర్:171ఆ 1/3 విస్తీరణం ఎ.00-36గుంట మొత్తం విస్తీరణం ఎ.01-00 గుంట. శ్రీ పిల్లి లక్ష్మినారాయణ తండ్రి నర్సములు గారి నుండి కొనుగోలు చేయుచున్నారు, ఇట్టి కొనుగోలుపై ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నట్లైతే ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపు వారి అభ్యంతరాలను తగిన ఆధారాలతో ఈ క్రింది ఆడ్రసుకు సంప్రదిం చగలరు. లేని పక్షములో షెడ్యూలు ఆస్తి పైవాద రహితమైనదని భావించగలరు. ఆ తరువాత వచ్చు ఏలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు చెల్లనేరవు.

ఆస్తి షెడ్యూలు : తీగల్‌వల్లి గ్రామము, నవాబ్ పేట మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో గల భూమి సర్వే నెంబర్:-171ఆ1/4 విస్తీరణం ఎ.00-04 గుంట (Out of ఎ.00-20గుంట) మరియు సర్వే నెంబర్:171ఆ1/3 విస్తీరణం ఎ.00-36 గుంట మొత్తం విస్తీరణం ఎ.01-00గుంట.
సర్వే నెంబర్:-171ఆ 1/4 &171ఆ 1/3
ఈ భూమికి గల హద్దులు :
తూర్పు: Land of Chandraiah, పడమర : Road, ఉత్తరం: Remaining Land, దక్షిణం : Road.

V.VIGNANESHWARA SHARMA B.Sc., LL.B.,
Advocate, Office: H.No.7-5-24, Road No.1/B, Venkateshwara Colony,
Mahabubnagar. Cell No.9440295065

అధికారులు జాగ్రత్తగా పని చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి)జనవరి31: ప్రభుత్వ పథకాల అర్హుల విషయంలో అధికారులు జాగ్రతగా పని చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మద్దూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ మద్దూర్ మండల అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ అర్హుల జాబితా వివరాలను అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనే మద్దూర్ మండలం ఉందని అధికారులు గుర్తుపెట్టుకొని పనిచేయాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గత నెల జనవరి 26వ తేదీన మండలంలో ఎంపి క చేసిన గ్రామాల్లో నాలుగు పథకాలకు సంబంధించిన ఎంతమంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారని, ఎంత మంది ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు? ఎన్ని బృందాలు సర్వేచేశాయి? వారిలో ఎంతమంది అర్హులుగా నిర్ధారించారని అడిగి తెలుసుకున్నారు. మండలంలో డీఆర్డీవో సైతం అధికారులతో సమీక్ష జరిపి మార్గ నిర్దేశం చేయాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలవుతుందా? లేదా? అని ఎంఈవో ను ప్రశ్నించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అ డిగిన కలెక్టర్‌కు మండలంలోని పల్లెర్ల, నందిపాహాడ్ పా ఠశాలల్లో పాత బియ్యం ఉన్నాయని ఇటీవల ఆ బియ్యా న్ని మార్చి కొత్త బియ్యాన్ని తెప్పించడం జరిగిందని ఎం ఈవో వివరించారు. వంట ఏజెన్సీ, నూనె, ఇతర నిత్యావసర సరుకులను అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మధ్యా హ్న భోజన పథకం అమలులో క్షేత్రస్థాయిలో పరిశీలిం చి రిమార్క్స్‌తో పాటు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ కో రారు. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటి నుంచి కూరగాయాలు తెచ్చుకుంటున్నారని, తమకు కేటాయించిన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొత్త మున్సిపాలిటీగా ఏర్పడిన మద్దూర్ పక్కనే ఉన్న చాపన్ చెరువుతండా, ఎర్రగుంటతండా, భీంపూర్, నాగంపల్లి గ్రామాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. కొ త్త మున్సిపాలిటీకి ఎంత మంది అధికారులను నియమించారని కలెక్టర్ ప్రశ్నించగా నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన ఇంజినీర్, టీపీవో, అకౌంటెంట్‌ను మద్దూర్ మున్సిపాలిటీకి ఇన్‌చార్జిలుగా ప్రభుత్వం నియమించినట్లు ఇన్‌చార్జి కమిషనర్ నాగరాజు తెలిపారు. అనంతరం మద్దూర్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. దవాఖానలో ఉన్న రోగులతో అప్యాయంగా మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని, డాక్టర్లు వస్తున్నారా ? అని రోగులతో ఆరా తీశారు. దవాఖాన ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న పీయూ ఉపకులపతి, ఎస్పీ

మహబూబ్‌నగర్, జనవరి 31 : ప్రమాద రహిత మహబూబ్‌నగర్ లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జీఎస్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలోని లైబ్రరీ ఆడిటోరియంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకలకు ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్ కిషన్ అధ్యక్షతన వహించారు. నేటి నుంచి హెల్మెట్ ఉంటేనే యూనివర్సిటీలోకి అనుమతి ఇచ్చే నిబంధనలు అమలు చేస్తామన్నారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ గత సంవత్సరం మహబూబ్‌నగర్‌లో 273 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. ఈ సందర్భంగా రవాణాశాఖ, టోల్ ప్లాజా జీఎంఆర్ విభాగం ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీని పీయూ వైస్‌చాన్స్‌లర్, ఎస్పీ జానకి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, పీయూ రిజిస్ట్రార్ చెన్నప్ప, ట్రాఫిక్ డీఎస్పీ సుదర్శన్, ఎన్‌హెచ్ఐ ప్రాజెక్టు మేనేజర్ దీప, ట్రాఫిక్ సీఐ భగవంత్ రెడ్డి, డీటీవో రఘుకుమార్, ఎంవీఐ వాసుదేవ రావు, ఆర్టీఏ మెంబర్ సలీం, పోలీసులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో పిల్లల మేధస్సు పెరుగుతుంది

వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ఎంఈవో ఉషారాణి

భూత్పూర్, జనవరి 31 : పాఠశాలల్లో ఏర్పాటు చేసే వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా పిల్లల మేధస్సు పెరుగుతుందని ఎంఈవో ఉషారాణి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని న్యూఎరా పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక(సైన్స్ ఫేర్)ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాలను తిలకించారు. ప్రదర్శనలు ఎంతో ఆలోచింప చేసేవిగా ఉన్నాయని విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ క్రాంతికుమార్, న్యూరిషి విద్యా సంస్థల అధినేత వెంకటయ్య, ప్రైవేట్ పాఠశాలల జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీమోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ప్రతిమ, లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అపార్డ్ కార్డును జాగ్రత్తగా చేయాలి

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం అపార్డ్ కార్డును ఏర్పాటు చేసినట్లు ఎంఈవో ఉషారాణి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అపార్డ్ కార్డు విషయంలో ఉపాధ్యాయులంతా చాలా జాగ్రత్తగా దరఖాస్తు చేయాలని సూచించారు. విద్యార్థికి జీవిత కాలంలో పనికి వచ్చే విధంగా ఇది పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్‌ఎంలు ఆనందమ్మ, లావణ్య, సీఆర్పీలు ఠాగూర్, నాగేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు

కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు

మహబూబ్‌నగర్, జనవరి 31 : తెలంగాణ ఉద్యమ కారులు కోర్టుకు హాజరుకాగా న్యాయమూర్తి విచారణలో భాగంగా ఫిబ్రవరి 22కు వాయిదా వేస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో సకల జనుల సమ్మె కాలం నాటి ఆక్రమ కేసులో 28మంది ఉద్యమకారులకు గత ప్రభుత్వం కేసులు నమోదు చేయగా వారిలో 19 మంది శుక్రవారం ఉదయం న్యాయస్థానం ముందు హాజరుకావడం జరిగిందన్నారు. అయితే వారు మాట్లాడుతూ 70 సంవత్సరాలపై పడ్డ ఆర్టీసీ ఉద్యోగులు, రా ష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో అవస్థలకు లోనై నేడు కో ర్టు హాజరు కావడం జరిగిందన్నారు.

ఈ క్రమంలో జడ్జి గతంలో కేసులో ఉన్నా 28 మందికి గానూ 28 మంది కోర్టుకు హాజరైతే తప్పా కేసును కొట్టివేయడం జరగదు అని వారికి న్యాయస్థానం తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్‌కు గుర్తింపు కార్డు అందజేత

ఐడీ కార్డు ్లఅందజేస్తున్న మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 31 : జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, గుర్తింపు కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి గుర్తింపు కార్డులను అందజేశారు. నూతన కమిటీ అధ్యక్షుడు కుమ్మరి నర్సింహ, ప్రధాన కార్యదర్శి హరీశ్‌కుమార్, కుణాకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, మాధవరెడ్డి, హబీబ్‌లను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేశ్ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

నారాయణపేట టౌన్, జనవరి 31 : పదో తరగతి ఫలితాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా జిల్లాలోని 88 పాఠశాలలకు చెందిన ఆక్టివ్ టీచర్లకు కేరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ అనే అంశంపై కొనసాగుతున్న ఓరియెంటేషన్ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడితే ఆశించిన ఫలితాలు దక్కుతాయన్నారు. విద్యార్థులకు ఉన్న పరీక్షల భయం, ఆందోళనలు తొలగించాలన్నారు. గత ఏడాది మాదిరిగా ఈసారి పది ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన

జడ్చర్ల, జనవరి 31 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్ శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు, పోలీసుబందోస్తును ఎస్పీ జానకి పరిశీలించారు. అనంతరం ఆమె గ్రామంలో పర్యటించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పార్కింగ్, కోనేరు, దాసోంగాకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షెడ్లు, సీసీ కె మెరాలు, రథాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అధికారులు అన్ని చ ర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీ సుకోవాలని, ఆలయ అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ ఆదిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, విశ్వం, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్, జనవరి 31 : తన తమ్ముడిని పైచదువులకు కోసం అన్న బస్సు ఎక్కించేందుకు వచ్చిన ఆ సోదరులకు మృతువు రూపంలో గుర్తుతెలియని వాహనం వచ్చి ఢీకొట్టడంతో అన్న మృతిచెందగా, తమ్ముడు తీవ్రగాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ కథనం మేరకు మండలంలోని పోతన్‌పల్లికి చెందిన అంజి(40), కేశవులు సొంత ఆస్తదమ్ములు. అయితే కేశవులు గుంటూరులో కాలేజీ చదువుతున్నాడు. శుక్రవారం మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి గుంటూరు వేళ్లేందుకు బస్సు ఎక్కించేందుకు వీరిద్దరు అన్నదమ్ములు ఇంటి నుంచి తమ బైక్‌పై బయలు దేరారు. అన్న అంజి బైక్ నడుపుతుండగా తమ్ముడు కేశవులు వెనుకాల కూర్చున్నాడు. వెళుతున్నా క్రమంలో మన్యంకొండ స్టేజి వద్ద ఎదో గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి బైక్ డీ కొట్టి వెళ్లింది. వారు తీవ్రగాయాలతో రోడ్డు పై పడి ఉన్నారు. అటుగా వెళుతున్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి వారిని గమనించి వెంటనే వారి వద్దకు వెళ్లి చూసి వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మార్గ మధ్యలోనే అన్న అంజి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తమ్ముడి కాలు, చెయ్యి విరిగి తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

'లక్ష డప్పులు.. వేల గొంతులు' విజయవంతం చేయాలి

- కవి, గాయకుడు సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్న

ర్యాలీ నిర్వహిస్తున్న ఆయా సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 31 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుల కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని చలనచిత్ర సెన్సార్‌బోర్డు మాజీ సభ్యుడు, కవి, గాయకుడు సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్న కోరారు. పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డప్పులతో సన్నాహక ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వర్గీకరణ సాధనకు భారీగా చేపట్టిన లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో మరోసారి చరిత్రలో చిరస్థాయిగా నిలవబోతుందని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు ఏబీసీడీ వర్గీకరణతక్షణమే అమలు చేయాలని ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో శరత్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగ, పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్లు డా.రాజ్‌కుమార్, డా.మాలవి, డా.అర్జున్‌కుమార్, డా.శైలేశ్, డా.జ్ఞానేశ్వర్, డా.శివకుమార్‌సింగ్, డా.వినోద్‌కుమార్, జేఏసీ చైర్మన్ రాము, ఎంఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు కమలాకర్, గణేశ్, నాగేందర్, రాము, శ్రీనివాస్, వంశీ, రవీందర్, రాజేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

జడ్చర్ల, జనవరి 31: జడ్చర్లలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని బొటానికల్ గార్డెన్‌లో చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు చెట్లకు నీళ్లు పోసేందుకు గానూ పాదులను తీశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ సదాశివయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధుల బారి నుంచి మనల్ని మనం రక్షించుకోగలమన్నారు. వలంటీర్లు స్వచ్ఛతలో పాల్గొనడంతో దేశం పట్ల అంకిత భావం ఏర్పడటమే కాకుండా తమ పరిసర ప్రాంతాల్లో వారికి అవగాహన కూడా చేస్తారని తెలిపారు.

శిశు మరణాలు తగ్గించాలి

నారాయణపేటటౌన్, జనవరి 31 : జిల్లాలో శిశు మరణాలు తగ్గించేందుకు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో శిశుమరణాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. శిశు మరణాలు తగ్గించేందుకు గర్భిణీగా ఉన్నప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పుట్టిన పిల్లలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించాలన్నారు. పాలు పట్టే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిబిడ్డల ఆరోగ్యం తదితర అంశాలపై ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమం లో అధికారులు శైలజ, మహేంద్రవర్మ, రాఘవేందర్, ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో 'ఉపాధి' సిబ్బంది నిరసన

నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి సిబ్బంది

ఊట్కూర్, జనవరి 31 : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది ఆందోళన బాట పట్టారు. శుక్రవారం భోజన విరామ సమయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈజీఎస్ ఉద్యోగులకు పేస్కేల్ అమలు చేస్తామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీవో సత్యప్రకాశ్, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడిపించాలి

ఊట్కూర్, జనవరి 31 : మండలకేంద్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వారంరోజులపాటు వైభవంగా జరిగే బీరలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు మక్తల్, నారాయణపేట రూట్లలో ప్రత్యేక బస్సులు నడపాలని కోరుతూ అడ్వకేట్ భరత్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం యువకులు పేట